అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్పందన కార్యక్రమంలో అందించిన అర్జీలను నిర్ణీత గడువులోగా తిరిగి రీ ఓపెన్ కాకుండా వుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచించారు. సోమవారం కలక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనరాయణ శర్మ, డీఆర్ఓ చంద్ర శేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు లలితా, మోవిడి వాణి, సాయిశ్రీ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 170 అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అయినందున కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల టార్గెట్ జూలై 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ఎలెక్షన్ సమ్మర్ రివిజన్‌లో భాగంగా ఈ నెల 21 నుండి బిఎల్ఓలు డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పునరావృతం కాకూడదు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జగనన్నకు చెబుదాం, స్పందనకు అందే ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కారానికి కృషి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం యాక్షన్ ప్లాన్ సచివాలయాల వారిగా సిద్ధం చేసుకో వాలన్నారు. ఫిర్యాదులకు ఇచ్చే ఎండార్స్మెంట్‌ను ఆయా విభాగాధిప తులు పరిశీలించాలని, విభాగాల వారిగా జగనన్నకు చెబుదాం అర్జీలకై ప్రత్యేక సిబ్బందిని కేటాయించుకోవాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన స్పందనలో 35 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సోమవారం తనిఖీ చేసారు. రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్ళు తొలగించి తాళాలు తీసి గోడౌన్ లోపల ఉన్న ఇవియంలు ఉంచిన బాక్స్‌లను కలెక్టర్ పరిశీలించి తిరిగి గౌడన్లకు తాళాలు వేసి సీళ్ళు వేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ సాంబశివరావు తదితరు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో పాల్గొనెలా ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరే షన్: చదవుతో పాటు తమకు నచ్చిన క్రీడల్లో కూడా పాల్గొనెలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్స హించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. సిలంబం పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన మున్సిపల్ స్కూల్ విద్యార్థి దిలీప్ కుమార్‌ను సోమవారం కమిషనర్ అభినందించారు. సిలంబం అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో జొన్నలగడ్డలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సిలంబం పోటీల్లో నగరపాలక సంస్థ పరిధిలోని కెవిఎస్ఆర్టిఎంసిహెచ్ స్కూల్ విద్యార్థి దిలీప్ కుమార్ బంగారు పతకం సాధించి ఈ నెల 9 వైజాగ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దిలీప్ కుమార్‌కు ఉచితంగా శిక్షణ ఇచ్చిన సిలంబం కోచ్ వర్మ రుద్రరాజును కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు.

ప్రపంచ మెకానిక్స్ డే

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో "మా బైక్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్" సభ్యులు సోమవారం ప్రపంచ మెకానిక్స్ డే ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్బీపి రోడ్డు నుంచి జీవించి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శన గావించి ప్రపంచ మెకానిక్స్ డే ప్రాధాన్యతను ర్యాలీలో ప్రజలకు వివరించారు. అసోసియేషన్ అధ్య క్షుడు షేక్ కాలేషా మాట్లాడుతూ దశాబ్దాలుగా బైక్ మెకానిక్‌నే నమ్ము కొని జీవనోపాధిగా పనిచేస్తున్నామని ప్రభుత్వం బైక్ మెకానిక్‌లకు ప్రత్యేక ఆటోనగర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేక బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు ఇన్సూరెన్స్, వివిధ ప్రభుత్వ పథకాలను వర్తింపజేసి చేయాలని వారు కోరారు. కార్యక్రమం లో సెక్రెటరీ సుభాని, ట్రెజరీ రియాజ్ సభ్యులు పాల్గొన్నారు.

ముస్లింల పక్షపాతి జగన్

విశాలాంధ్ర-పొన్నూరు : మునిపల్లె గ్రామంలో సోమవారం గ్రామంలో ముస్లింల ప్రార్థన అవసరాలకు మసీదు, ఉర్దూఘర్ కోసం ప్రభుత్వం నుంచి 4 సెంట్ల స్థలం మంజూరు చేసి ఆయన చేతుల మీదగా పత్రాలను కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో పదవులు అందించటం జరిగిందని పేర్కొన్నారు. పవిత్ర హజ్ యాత్రను కూడా గుంటూరు జిల్లాలో ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సభ్యులు షేక్ సైఫుల్లా, గ్రామ సర్పంచ్ కూచిపూడి స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

తూటుకాడ తొలగించాలి: కేవీవీ

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు ఛానల్‌లో పేరుకుపోయిన తూటికాడను తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ పరిధిలోని చిన్నకాకాని గ్రామంలో సోమవారం గుంటూరు ఛానల్‌ను పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు సచివాలయ అధికారులకు, కలెక్టర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఈ సందర్భంగా కేవీవీ మాట్లాడుతూ తూటి కాడ పూర్తిగా నిండిపోవడంతో వ్యవసాయ పనుల నిమిత్తం ఉపయోగించుకుంటానికి కూడా లేకుండా పోయింది. తాగునీటి కూడా వినియోగించడం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. గుంటూరు ఛానల్‌లో గుర్రపు డెక్క తూటకాడ పేరుకుపోవడం వలన మురుగునీరుగా మారిపోయిందని అదే నీటిని ప్రజలకు తాగునీరుగా అందిస్తున్నారన్నారు. ఆ నీటిని ఫిల్టర్ చేసి పంపిస్తున్న నీరు కంపు కొడుతుందని అన్నారు. పది రోజుల్లో తూటికాడని తొలగించని పక్షంలో గ్రామస్తులందరితో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాలను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. పరిశీలించిన వారిలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, జోహార్ జానీ, జూట్రు శంకర్రావు, పొన్నెకంటి రాధా కృష్ణ, పొదిలి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

సాగుసాయం రూ.10 వేలు ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర-మంగళగిరి: తెలంగాణ ప్రభుత్వం తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు సాగుసాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు రూ.10 వేల సాగుసాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం, కౌలు రైతు సంఘం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. అందులో భాగంగా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని చినకాకానిలో సచివాలయ కార్యదర్శికి కేవీవీ ప్రసాద్ సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రైతుపై రూ.2.45 లక్షల అప్పు ఉందని, దేశంలో ఆత్మ హత్యలలో ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో ఉందని చెప్పారు. వారిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులే ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వాలు పట్టించుకో వడం లేదన్నారు. రైతులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధరకు అమ్ముకోలేకపోతున్నారని మండిపడ్డారు. అప్పులు అధికమై చిన్న, సన్నకారు రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఆత్మహత్యల నివారణకుగాను రెండెకరాలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం ఇవ్వాలని, రెండు ఎకరాలకు పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకు రూ.10 వేల చొప్పున సాయం అందించాలని డిమాండ్ చేశారు. సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, ఉపకరణాలను 90 శాతం సబ్సిడీతో అందించాలన్నారు. రైతుసంఘం మంగళగిరి నియోజక వర్గ అధ్యక్షుడు యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయం చేయాలంటేనే రైతులు భయపడుతున్నారన్నారు. నకిలీ ఎరువులు రాజ్యమేలుతున్నాయని, ఆర్‌బీకేలు ఉత్సవ విగ్రహాల్లో ఉన్నాయని, అవి రైతుకు ఎలాంటి ప్రయోజనం కలిగించడం లేదని విమర్శించారు. ఈ నెల 10, 11 తేదీలలో రైతులను, కౌలు రైతులను సమీకరించి రైతు భరోసా కేంద్రాల వద్ద సామూహిక దీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. 17, 18, 19 తేదీల్లో అన్ని నియోజకవర్గాలలో రౌండ్‌టేబుల్ సమావేశాలు, 26 నుంచి 30 వరకు విజయవాడ కేంద్రంగా సామూహిక రైతుదీక్షలు, 31 నుంచి నిరవధిక దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయం దండగలా మారిందన్నారు. మోటార్లకు మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. రైతులకు, కౌలు రైతులకు అన్ని రకాల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌహర్ జానీ, జూట్రు శంకర్రావు, పొన్నెకంటి రాధాకృష్ణ, పొదిలి మరియదాసు, గ్రామరైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలను సీజ్ చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : కొత్తపేట నారాయణ విద్యాసంస్థ అకాడమీ పేరుతో గత మూడు సంవత్సరాలుగా జూనియర్ కళాశాల నిర్వహిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నదని, తక్షణమే నారాయణ విద్యాసంస్థను సీజ్ చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు డీఆర్వో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ అకాడమీల పేరుతో జూనియర్ కళాశాల నిర్వహిస్తూ విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కొత్తపేట నారాయణ విద్యాసంస్థపై అనేకసార్లు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. గత రెండు నెలలుగా జిల్లా స్పందన కార్యక్రమంలో ఇదే విషయంపై కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని అన్నారు. ప్రభుత్వం నుంచి ఈ కళాశాలకు ఎటువంటి గుర్తింపు లేదని ఆర్ఐఓ తెలిపారని నాయకులు అన్నారు. స్పందించిన డీఆర్వో ఈ కళాశాలపై తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలని ఆర్ఐఓకు ఆదేశాలు జారీ చేశారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు అమరనాథ్, కలిబి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భరోసా 'కోస్టర్ కేర్' ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య పరంగా పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలతో పాటు తమవంతు వారికి ఆరోగ్య భరోసా కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కోస్టర్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న...అనారోగ్యాలతో కూనారిల్లుతున్న పేదలకు అత్యాధునిక వైద్య చికిత్సలు అందించటమే కోస్టర్ కేర్ హాస్పిటల్ కర్తవ్యమన్నారు. ఈ మేరకు స్వర్ణముఖి ఫౌండేషన్, కోస్టల్ కేర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు దేవినూతల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్లకు బీపీ, షుగర్, కంటి పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. అదేవిధంగా శిబిరానికి వచ్చి చూయించుకున్న పేషంట్లకు ఓపీ, రక్త పరీక్షలు, మందులలో, అడ్మిషన్‌లలో రాయితీ పొందవచ్చని కోస్టల్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం పేర్కొన్నారు. హెల్త్ ఇన్సూరెన్సులు, సర్జికల్ ప్యాకేజీలు ఉన్నట్లు చెప్పారు.

డాక్టర్ షమ సుల్తాన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక గుంటూరు వారితోటలో ఉన్న హోప్‌విన్ హాస్పిటల్ నందు ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, ఐయూఐ స్పెషలిస్ట్ డాక్టర్ షమ సుల్తాన జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సీనియర్ ల్యాప్రోస్కోపిక్ సర్జన్, హోప్‌విన్ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ నజీరుద్దీన్, హాస్పిటల్ సిబ్బంది నడుమ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం డాక్టర్ నజీరుద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ షమ సుల్తాన రానున్న కాలంలో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ షమ సుల్తానకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో హోప్‌విన్ హాస్పిటల్ డైరెక్టరు డాక్టర్ బషీరుద్దీన్, ప్రముఖ ఆర్థోపెడీషియన్ డాక్టర్ రాహుల్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ పి.నాగేశ్వరరావు, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

'ఆది జాంబవ మాదిగ మహర్షి' గురు పూజోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్‌పేటలో వేంచేసి ఉన్న శ్రీ మోహనరంగ నాయక స్వామి వారి దేవస్థానం నందు ఆది జాంబవ మాదిగ మహర్షి గురు పుజోత్సవం మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కనులవిందుగా జరిగింది. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవర ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, మరికొంత మందితో కలిసి హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదవాలి: సురేష్

విశాలాంధ్ర-తాడికొండ : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. తాడికొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం అమ్మఒడి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. నేడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారని, నాడు-నేడు కింద రూ.కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెడితే టీడీపీ ప్రభుత్వం నానా యాగి చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు. 14 సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడైనా పేదల చదువుల గురించి పట్టించుకున్నాడా అని నిలదీశారు. గత ప్రభుత్వంలో విద్య కుంటూ పడిందని ఆరోపించారు. ప్రనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ అత్తోట దీప్తి, ఎంఈఓ తెనాలి ఇందిరా, సర్పంచ్ తోకల సరోజిని, నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు, ప్రిన్సిపాల్ ఎన్.మరియదాసు, ఏపీఎం పి.సాంబశివరావు పాల్గొన్నారు.

ఎస్వీ రంగారావు జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : ఎస్వీ రంగారావు 105వ జయంతిని పురస్కరించుకొని తెలుగు దేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ నెహ్రూనగర్ ఒకటో లైన్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. నెహ్రూనగర్ ఎస్వీ రంగారావు సేవాసమితి అధ్యక్షులు చుండూరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వెండితెర విలక్షణ నటుడిగా సినీ పరిశ్రమతో పాటు తెలుగు, తమిళ ప్రేక్షకులందరూ బ్రహ్మరథం పట్టిన మహనీయులు ఎస్వీ రంగారావు అని కొనియాడారు. ఏ పాత్రలోనైనా ఇట్టే ఇమిడిపోయే మహానటుడు, హాస్యానైనా, కుటుంబ కథ చిత్రమైన ఆయన పాత్ర ఉందంటే ఆ పాత్రకి పేరు వచ్చేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగోప నాగేశ్వరరావు, తాడివక సుబ్బారావు, పరుచూరి రాము, నిశంకర్ అమర్నాథ్, కొండేపు శేఖర్, ఉప్పుటూరి నారాయణ పాల్గొన్నారు.

బీసీల హక్కుల కోసం పోరాటం తథ్యం

విశాలాంధ్ర-చేబ్రోలు: బీసీల హక్కుల కోసం పోరాటాలు తథ్యమని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గరువు పాలెంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంక్షేమం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9వ తేదీన ఖాజా సమీపాన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ విగ్రహన్ని ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిలేష్ యాదవ్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం గోడపత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-చేబ్రోలు: డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగాయి. చేబ్రోలు మండల డీలర్ల అసోసియేషన్ ఎన్నికను తహస్లీల్దార్ కార్యాలయంలో జరిగాయి. అధ్యక్షులుగా మేడా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గా నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్ల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. డీలర్ల సక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల పాల్గొన్నారు.

గోరంట్లలో అన్నదానం

విశాలాంధ్ర-గుంటూరు : గురుపౌర్ణమి సందర్భంగా గోరంట్ల మెయిన్ రోడ్‌లో గల సాయిబాబా దేవస్థానంలో గోరంట్ల మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్‌లు సోమవారం ప్రారంభించారు. తొలుత మేయర్ మనోహర్ నాయుడు, తులసి ధర్మచరణ్ ఆలయ కమిటీ సభ్యులతో కలసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల నుంచి ఆశీర్వాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, యర్రంశెట్టి సూరి, తోట రంగారావు, ప్రసన్నాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గోరంట్ల స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-మంగళగిరి : రోటరీ క్లబ్ 2023-24 సంవత్సరానికి ఎన్నిక కాబడిన రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం లిటిల్ విలేజ్ హోటల్‌లో జరిగింది. రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర రెడ్డి, నూతన అధ్యక్షులు అందే రేవంత్, కార్యదర్శి గాజుల శ్రీనివా సరావు, కోశాధికార నూతలపాటి వెంకటేశ్వరరావు 16 మంది డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ భూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, గోదావరి వరద బాధితులకు తక్షణం స్పందించి విస్తృత సాయం చేయడం, భారీ సంఖ్యలో తోపుడు బండ్లను వితరణ చేయడం లాటి కార్యక్రమాలను కొనియాడటమే కాకుండా, ఈ సంవత్సరం కొత్త కార్యవర్గం సమాజ హితం కోసం మరింత విస్తృతంగా పని చేయాలని సూచించారు. నూతనంగా క్లబ్ సభ్యత్వం స్వీకరించిన వారిచే అసి స్టెంట్ గవర్నర్ వేణుగోపాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ, సతీష్ బాబు, డైరెక్టర్లు లంకా ప్రసాద్, పారేపల్లి నిరంజన్ గుప్తా, కాపరౌతు సుందరయ్య, అందే మురళీమోహన్‌రావు, వీసం ప్రసాద్, శ్రీభాష్యం రంగనాథ్, జొన్నాదుల బిక్షారావు పాల్గొన్నారు.

టీడీపీ అధికారమే లక్ష్యంగా బీసీలు పనిచేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బీసీ వర్గాలు సన్నద్ధం కావాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరి డాక్టర్ ఆంజనేయ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావును ఆయన సోమవారం పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ బీసీ వర్గాలని ముఖ్యంగా చేనేత రంగాన్ని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం దెబ్బతీసిందని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేనేతకు ఇచ్చిన సబ్సిడీలను భూస్థాపితం చేసి నూటికి 20 మందికి చేనేత నేస్తం పథకాన్ని వర్తింపజేస్తుందని విమర్శించారు. బీసీలకు ఏదో చేస్తున్నామని చెప్పి 56 కార్పొరేషన్లు పెట్టి కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా అవమానిస్తున్నారని రవీంద్ర ఆరోపించారు. రాబోయే ఐదు ఆరు మాసాలు కీలకమైన రోజులని పార్టీ శ్రేణులు బీసీ వర్గాలు అప్రమత్తంగా ఉండి జగన్‌మోహన్ రెడ్డిని ప్రభుత్వాన్ని పారదోలే విధంగా కార్యోన్ముఖులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారంపూడి అంకమ్మరావు, తిరువీధుల బాపనయ్య, వాకా మాధవరావు, వంగర లక్ష్మయ్య, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కిషోర్‌కు 'డాక్టర్స్ డే అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో వివిధ హోదాలలో సుదీర్ఘ విశిష్ట సేవలు అందించిన డాక్టర్ నాగళ్ళ కిషోర్‌కు రాష్ట్ర స్థాయి 'డాక్టర్స్ డే అవార్డు' లభించింది. గుంటూరు ఐఎంఏలో సభ్యుడైన డాక్టర్ కిషోర్ 2008-2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై రాష్ట్రంలో ఐఎంఏ బలోపేతా నికి విశేష కృషి చేశారు. అనంతరం ఆయన ఐఎంఏ సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. యువ వైద్యులను ప్రోత్సహించడం, అందర్నీ కలుపుకుపోయే మనస్తత్వం గల డాక్టర్ కిషోర్ ఐఎంఏలోనే కాక ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగాను, వైస్ చైర్మన్‌గాను విశేష సేవలు అందించారు. ఈ అవార్డును డాక్టర్ కిషోర్ జూలై 2న తిరుపతిలో జరిగిన ఐఎంఏ రాష్ట్ర స్థాయి సమావేశంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ బి. అశోకన్, జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ వెంకటాచలం, ఏపీ జాతీయ నాయకులు డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ రాయపు రమేష్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్, కోశాధికారి డాక్టర్ ఎం. రవీంద్ర, డాక్టర్ జేసీ నాయుడు తదితరులు డాక్టర్ కిషోర్‌కు ఈ అవార్డును అందజేశారు. డాక్టర్ కిషోర్‌కు ఈ అవార్డు లభించడం పట్ల గుంటూరు ఐఎంఏ శాఖ హర్షం వ్యక్తం చేసింది.

మైనార్టీల అభివృద్ధికి అనేక పథకాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మైనార్టీల అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు అమలు చేస్తే, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పథకాలన్నీ రద్దు చేసారని జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార బస్సు యాత్ర సోమవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నిర్వహించారు. తొలుత వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో పూజలు నిర్వహించి బస్సు యాత్ర ప్రారంభించడం జరిగింది. కొత్తపేటలో టీడీపీ హయాంలో నిర్మించిన పోలీస్ స్టేషన్, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ హయాంలో నిర్మించిన అన్నా క్యాంటీన్‌ని చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. తదుపరి పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బస్టాండ్ వద్దకు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులార్పించారు. అనంతరం మోడరన్ పోలీస్ స్టేషన్‌ని, బిసి హాస్టల్‌ని చూపిస్తూ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. మాజీమంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, గుంటూరు పశ్చిమ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేసన నరేంద్ర వర్మ, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **VULLI ANIL** (Old Name), S/o VULLI SAMBASIVA RAO, R/o. Flat No.201, ANNAPURNA NILAYAM, NEAR AYYAPASWAMY TEMPLE, SAMPATH NAGAR, GUNTUR-522003, GUNTUR DISTRICT, ANDHRA PRADESH. Have changed my name to **VULLI ANIL KUMAR.** Hereafter my name is known as **VULLI ANIL KUMAR.**

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S.No:159/2022

Between:
Chitluri Venkata Satya Narayana Rep.by his GPA Holder Chitturi Satya Narayana - **Plaintiff**

AND

M/s. Satya Constructions Rep.by its partners & Others. - **Defendants**

To,
D-1:M/s. **Satya Constructions Rep. by its partners Maddirala Samba Siva Rao, Popuri Satya Narayana,** O/o. D.No.4-20-23, 3rd floor, Besides Bommidala Kalyana Mandapam,1st line Siddardha Nagar, Main Road, Guntur.
D-2:Maddirala Samba Siva Rao, S/o. Ankamma, Partner, M/s.Satya Constructions, R/o. Flat No: 403, Satyamini, 3/12th line Brodipet, Guntur,Guntur Dist.
D-3:Popuri Satya Narayana, S/o. Subbaiah, Partner, M/s. Satya Constructions, R/o.Flat No: 405, Satyanivas Apartments, 2/12th line Brodipet, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: **20-07-2023**న ఉ. గం.**10-30**ని.లకు పై తెలి పిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ తరఫు అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది: **20-07-2023**
(శ్రీ కోర్టు వారి అనుమతితో)

బి.రవీంద్ర కుమార్, బి.బాలాజీ చక్రవర్తి,
వాది తరఫు అడ్వకేట్స్, గుంటూరు,
సెల్ :9030377917

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
గుంటూరు బ్రాంచ్, రాజీవ్‌గాంధీ భవన్, గుంటూరు

వాహనం వేలం అమ్మకం ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత బకాయి చెల్లింపు నందు విఫలమైనందున బ్యాంకు వారు ఋణగ్రహీత మరియు హామీదారులచే అమలుచేయబడిన తనఖా ఒప్పందము క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, వారి వద్ద తనఖా ఉంచిన దిగువ తెలిపిన వాహనము తిరిగి స్వాధీనత/జప్తు చేసికొని "ఎక్కడ ఎలా ఉందో అలాగే & ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన వేలం ద్వారా విక్రయం జరుపుచున్నారు. మరియు వేలం నోటీసు నందు సవివరముగా చెప్పిన నియమములు & నిబంధనలకు లోబడి మాత్రమే అమ్మకం జరుపబడును.

వేలం తేది: 21-07-2023

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	బకాయి మొత్తము	హైపోథికేటెడ్ మువబుల్ మిషనరి-మేక్ & మోడల్ మొదలైన వాటి వివరణ,వస్తువుల వివరణ	రిజర్వు ధర	ఇఎమ్‌డి
శ్రీ నాగ వెంకట సీతారామ రాజేష్ గండికోట, తండ్రి: శ్రీ జి.వెంకటేశ్వర్లు, ఫ్లాట్ నెం.5ఎఫ్, బొమ్మరిల్లు అపార్ట్‌మెంట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522034	రూ.7,43,115.78	HYUNDAI VERNA SX(O)-CRDI-BS-IV, Diesel, Model-2018, Regn. No.AP07DW6251, Reg.of Year- 02/2018, Color-Polar White	రూ.5,00,000/-	రూ.50,000/-

వేలం జరుగు ప్రదేశం: బ్యాంక్ ఆఫ్ బరోడా, గుంటూరు బ్రాంచ్ నందు, వేలం తేది: 21-07-2023, సమయం: సాయంత్రం 4.00 గం॥ల నుండి, ఆసక్తి గల కొనుగోలుదారులు/బిడ్డర్లు ఈ తనఖా ఉంచిన చరాస్తులను తేది.16-07-2023న ఉదయం గం.10.00ల నుండి సాయంత్రం గం.5.00ల వరకు తనిఖీ చేసుకొనవచ్చును. EMD మొత్తం యొక్క డిడి మరియు నిర్దేశిత టెండరులో బిడ్‌ను సమర్పించుటకు చివరి తేది.21-07-2023 సాయంత్రం 4.00 గం॥లలోపు. డిడి " Bank of Baroda, Guntur Branch " పేరుతో గుంటూరులో చెల్లుబాటు అయ్యే విధంగా వుండవలెను. పూర్తి వివరముల వేలం నోటీసు & టెండరు ధరఖాస్తు బ్యాంక్ వారి యొక్క వెబ్‌సైట్ www.bankofbaroda.co.in నందు అప్‌లోడ్ చేయబడినది. మరియు బ్రాంచ్ నందు కూడా లభించును. కావున దయచేసి గమనించగలరు. వాహనములు రిజర్వుధర కంటే తక్కువ ధరకు అమ్మబడదు. ఏదైనా ఇతర సమాచారము కొరకు బ్రాంచ్ ల్యాండ్‌లైన్: 0863-2224775, బ్రాంచ్ మేనేజర్: శ్రీ కరుణాకరరావు, సెల్ నెం.8977513906 నందు సంప్రదించగలరు.
గమనిక : ఎలాంటి ముందస్తు సూచన లేకుండా వేలం ప్రక్రియను సవరించుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. అకౌంట్ ట్రాన్స్‌ఫర్లు బిడర్ల అకౌంట్ నుండి మాత్రమే అనుమతించబడును.
ప్రదేశం : గుంటూరు, తేది : 03-07-2023 సం/- అధీకృత అధికారి

muthoot HOUSING FINANCE
ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728500, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం.	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	రుణఖాతా సంఖ్య: 11204123971 1. జమ్ముల వెంకట శ్రీనివాసరావు 2. జమ్ముల లత	01-మే-2023	26-జూన్-2023	12-జూన్-2023 నాటికి రూ.10,10,033/- (పది లక్షల పదివేల ముప్పైమూడు రూపాయలు మాత్రమే)

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: షెడ్యూల్ నం.1: నర్సరావుపేట ఎస్ఆర్ఓ నందు రిజిస్టరైన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 8727/2012, తేదీ: 22-06-2012 ప్రకారం గుంటూరు జిల్లా, నర్సరావుపేట ఆర్.డీ., నర్సరావుపేట సబ్ రిజిస్ట్రార్, నర్సరావుపేట మున్సిపల్ ఏరియా, బరాన్‌పేట్, దాశిరేవుమిట్ట యొక్క పడమరవైపు, ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర, నర్సరావుపేట మున్సిపల్ పాత వార్డ్ 1, కొత్త వార్డ్ 34, పాత సర్వే డి.నం.89, పట్టా నం.113, టి.ఎస్.నం. 9/2, డోర్ నం.1-6-107, అసెస్‌మెంట్ నం. 113, విస్తీర్ణం 86-46 చదరపు గజాలు, 700 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి దాబా. హద్దులు: ఉత్తరం: మున్సిపల్ బజార్ 10-5 అ॥లు, దక్షిణం: కోటి వీరాంజనేయులు స్థలం సొంత గోడ 64-9 అ॥లు, తూర్పు: మున్సిపల్ రోడ్డు 10-105 అ॥లు, పడమర: మందాడి వెంకటేశ్వర్లు సొంత గోడ - 21 అ॥లు. షెడ్యూల్ నం.2: నర్సరావుపేట ఎస్ఆర్ఓ నందు రిజిస్టరైన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నం. 5084/2014, తేదీ: 01-07-2014 ప్రకారం గుంటూరు జిల్లా, నర్సరావుపేట ఆర్.డీ., నర్సరావుపేట సబ్ రిజిస్ట్రార్, నర్సరావుపేట మున్సిపల్ ఏరియా, బరాన్‌పేట్, దాశిరేవుమిట్ట యొక్క పడమరవైపు, ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర, నర్సరావుపేట మున్సిపల్ పాత వార్డ్ 1, కొత్త వార్డ్ 34, పాత సర్వే డి.నం.89, పట్టా నం.113, టి.ఎస్.నం. 9/2, బ్లాక్ నం.1/1, హౌస్ నం.1-6-107 యొక్క ఉత్తర భాగం, అసెస్‌మెంట్ నం. 1024000107, విస్తీర్ణం: 63-9 చదరపు గజాలు, 700 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల ఆర్‌సిసి దాబా. హద్దులు: ఉత్తరం: మున్సిపల్ బజార్ భూమి 52-9 అ॥లు, దక్షిణం: జమ్ముల లత భూమి 52-9 అ॥లు, తూర్పు: మున్సిపల్ రోడ్డు భూమి 10-105 అ॥లు, పడమర: జమ్ముల లత 10-105 అ॥లు.

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసి చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: గుంటూరు, తేదీ: 04-జులై-2023 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాలాంధ్ర-దుర్గి : సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిందని ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అడిగోప్పల సచివాలయం-2లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సచివాలయం-2లో గ్రామస్తుల నుంచి 245 అర్జీలు రాగా వాటిని అక్కడికక్కడే పరిష్కరించి అర్హత పత్రాలను అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరూ ప్రభుత్వం నుంచి లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా దాన్ని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని తెలిపారు. 11 రకాల ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలబోతు వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు చల్లా వెంకమ్మశ్రీనివాసరావు, తహశీల్దార్ జి.రమేష్ కుమార్, ఎంపీడీఓ కె.సమతావాణి, ఈఓపీఆర్డీ జి.ఎల్ఎన్ గుప్తా, వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పి.శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు, సెక్రటరీ హాఫీజుద్దీన్, సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.34.24లక్షలు

విశాలాంధ్ర-దుర్గి : నిదానంపాడులో వేంచేసియున్న అడిగోప్పల శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకల ఆదాయం రూ.34,24,435 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు తెలిపారు. 40 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కుబడులను హుండీల్లో సమర్పించుకున్నారు. హుండీల కానుకలను సోమవారం ఆలయ ముఖమండపంలో కారంపూడి గ్రూపు దేవాలయాల అధికారి, హుండీల లెక్కింపు ప్రత్యేకాధికారి సైదమ్మభాయ్ ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. ఆలయ సిబ్బంది, తాత్కాలిక సిబ్బంది, భక్తులు పాల్గొని కానుకలను లెక్కింపు నిర్వహించారు. బ్యాంకు అధికారులు వచ్చి మొత్తాన్ని అమ్మవారి ఖాతాలో జమ చేసి రశీదు ఆలయ సిబ్బందికి అందజేశారు. పెద్దలు కరాలపాటి సుబ్బారావు, కలవల వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓ నాగరత్నం బాధ్యతలు

విశాలాంధ్ర-యడ్లపాడు : మండల విద్యాశాఖాధికారి-1గా ఎంవీ నాగరత్నం సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆమె ఆదివారం జరిగిన బదిలీల్లో భాగంగా పదోన్నతిపై యడ్లపాడుకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఇన్‌చార్జీ ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న నాదెండ్ల మండలం ఎంఈవో తన సొంత మండలానికి పరిమితం అయ్యారు. ఆమెకు ఉపాధ్యాయ సంఘనాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు ఏవీ ప్రసాద్, మునియ్య, బీఎస్ఎల్ రాజు, గతంలో ఇక్కడ ఎంఈవోగా చేసిన అబ్బరాజు శ్రీనివాసరావు ఉన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : గ్రామీణ ప్రాంతాలలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని మండల పరిధిలోని లగడపాడు రెడ్డి సత్రంలో సోమవారం ఫ్యామిలీ ఇంటింటా కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ హాస్పిటల్ కన్నా ప్రభుత్వ వైద్యశాలలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, తహశీల్దార్ షమారాణి, సర్పంచ్ నాగేశ్వరరావు, వైద్య నిపుణులు వెలిగొండ రెడ్డి, హెల్త్ ఆఫీసర్స్ విజయ్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-యడ్లపాడు : సచివాలయ-2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ నాంపల్లి నాగ మల్లేశ్వరరావు, ఎంపీడీవో వై.హనుమారెడ్డి, మండల ఉన్నతాధికారులు, మండల జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్, సర్పంచ్ కారుచోల హేమ, వైసీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్, మాజీ అధ్యక్షుడు కల్లూరి విజయ్ కుమార్, నాయకులు కురంగి నాగమల్లేశ్వరరావు, కర్నాటి సుబ్బారావు, కురంగి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పలువురు అర్జీదారులకు రేషన్ కార్డులు, కాస్టు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేసారు.

లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అమరావతి : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారుల సమస్యలన్నీ తీర్చాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి మండలం నరుకుళ్లపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్యాంప్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్యాంప్‌లో ధృవీకరణ పత్రాలు, డాక్యుమెంట్లు ఆధార్‌తో ఇబ్బందులు.. ఇలా పలు రకాల సేవల్లో ఇబ్బందులను తెలుసుకొని అధికారులు పరిష్కరించారు. నరుకుళ్లపాడులో మొత్తం 204 సమస్యలను గుర్తించారు. వాటిని నెలరోజుల్లో పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. రేషన్ కార్డులో తప్పులు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఫ్యామిలీ మెంబర్ షిప్ సర్టిఫికెట్లు, క్రాప్ ఇన్సూరెన్స్.. ఇలా సచివాలయంలో సేవలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.మాదురి, ఎంపీపీ మేకల హనుమంతరావు, ప్రజాప్రతినిదులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక హైవే రోడ్డు పక్కన గల శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గుడిలో బాబా వారిని ప్రత్యేకంగా, అందంగా, అలంకరించి విశేష, సహస్రనామ, కుంకుమార్చన, అలంకరణ పూజలు నిర్వహించారు. గ్రామంతో పాటు పరిసర గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహశీల్దార్ జి.అంకారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, వివిధ శాఖల అధికారులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి వద్దకు వచ్చిన భక్తులు తమకు తోచిన విధంగా వస్తు, నగదు రూపంలో కానుకలు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. కొంతమంది భక్తులు కోటప్పకొండలో జరిగిన గిరి ప్రదక్షిణకు వెళ్లారు.

రహదారి నిర్మాణాలు చేపట్టాలంటూ రేపు పాదయాత్ర

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : వినుకొండ పట్టణం నుంచి మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతా లకు వెళ్లే ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. నియోజకవర్గ కేంద్రమైన వినుకొండ పట్టణానికి ప్రతిరోజు వేలాదిమంది ప్రజలు, ఉద్యోగస్తులు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి చేరుకునే రహదారులు మాత్రం అస్తవ్యస్తంగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన రోడ్లు పాడైపోయాయి. ఎన్నికల సందర్భాల్లో నాయకు లిచ్చిన హామీలు కూడా గాలికి కొట్టుకుపోయాయి. ఫలి తంగా తిమ్మాయపాలెం, కుమ్మరిపాలెం, భారతపురం, పానకాలపాలెం, దొండపాడు, నడిగడ్డ గ్రామాల రహదారులు ప్రయాణ సౌకర్యానికి అనువుగా లేకుండా పోయాయి. ప్రధానంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతినిత్యం ఆయా గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో వినుకొండ పట్టణానికి వస్తుంటారు. ప్రస్తుతం ఈ రహదారులు అనుకూలంగా లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. దీంతో ప్రత్యామ్నాయంగా నడిగడ్డ నుంచి మార్కాపురం వైపు వెళ్లే ప్రధాన రహదారి గుండా ప్రయాణించి తిరిగి వినుకొండకు చేరుకోవాలంటే మరింత ఆలస్యం అవుతా ఉంది. దీంతో చదువులకు ఆటంకం ఏర్పడుతుందని విద్యార్థిని, విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంత వాసుల రహదారి కష్టాలు తెలుసుకున్న వినుకొండ ఏరియా సీపీఐ నాయకులు ఆ గ్రామాలను పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను గుర్తించి, పరిశీలించారు. సమాచారం అందుకున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతివరప్రసాదరావు ఆయా గ్రామాల రహదారి నిర్మాణ పనులను చేపట్టకుండా నిర్లక్ష్యం వహించిన పాలకుల, నాయకుల వైఖరిని నిరసిస్తూ పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 5న ఉదయం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామం నుంచి వినుకొండ పట్టణం వరకు రాష్ట్ర, జిల్లా నాయకులు పాదయాత్ర కార్యక్రమం నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం ద్వారా రహదారుల నిర్మాణానికి ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చేందుకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు, రైతులు, విద్యార్థిని, విద్యార్థులు, యువకులు, పెద్ద సంఖ్యలో తరలి పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రహదారులను సందర్శించిన వారిలో సీపీఐ వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, విద్యార్థి సంఘ నాయకులు పి.శశి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు కొప్పరపు మల్లికార్జున రావు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు బి.కేశవ, కార్తీక్, అజయ్, రామాంజి, ఎర్ల వెంకటేశ్వర్లు, వెంకట్, ప్రకాష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

హాజరుకానున్న ముప్పాళ్ల

మూడో సారి సత్తెనపల్లిలోనే పోటీ చేస్తా: అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : వంగవీటి రంగా జయంతిని పురస్కరించుకొని ఈ నెల 4వ తేదీన ఆయన విగ్రహావిష్కరణ కార్యక్ర మాలు జయప్రదం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణ వైసీపీ కార్యాలయంలో జరిగిన విగ్రహావిష్కరణ విజయవంత సన్నాహ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ రంగ హత్య సమయంలో న్యాయవాదిగా ఉన్న తాను ఆయన మరణానంతరం 30 ఏళ్ల వయసులో ఎన్నికలలో పోటీ చేసి తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నికయ్యానన్నారు. ఈ కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేద్దామన్నారు. అవకాశాల కోసం పార్టీలు మారి, జెండాలు మార్చిన విశ్వాస ఘాతకుడిని కాదన్నారు. వైఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకుని వారి వెంట నడిచి విశ్వాస పాత్రుడిగా ఉన్నానన్నారు. మూడోసారి కూడా సత్తనపల్లిలోనే పోటీ చేస్తున్నానని అంబటి స్పష్టం చేశారు. పక్కాల సూరిబాబు, చలంచర్ల సాంబశివరావు, సహారా మౌలాలి, షేక్ నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, పెండెం బాబురావు, అచ్యుత శివప్రసాద్, వెలుగూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ రంగారావు జయంతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు జయంతి వేడుకలు విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బుడుగాల సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ నర్తనశాలలోని కీచకుని పాత్రకు జాకార్తాలో జరిగిన ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో ఉత్తమ నటుడు అందుకున్న ఏకైక మొట్టమొదటి అంతర్జాతీయ అవార్డు గ్రహీత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, పోతుగంటి రామకోటేశ్వరరావు, యెల్లినేడి రామస్వామి, చోటా శ్రీనివాసరావు, వేపూరి రామయ్య, కంబాల శ్రీనివాస్, బొడ్డు ప్రసాద్, బండారుపల్లి వెంకటేశ్వరరావు, దాసరి జ్ఞాన రాజ్ పాల్, జి.అమర్నాథ్, బత్తుల చంద్రశేఖర్, శిఖాం ఆదామ్, బెజగం రవికుమార్, కె.ఆంథోని, కట్టా రమేష్, శివ నాగేంద్ర, గంధం కోటేశ్వరరావు, జయపాల్, జొన్నలగడ్డ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వంత నిధులతో చేతిపంపుల మరమ్మతులు

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని మతుకుమల్లి గ్రామ యాదవ బజారులో గల చేతిపంపు మరమ్మత్తులకు గురై నెలలు గడుస్తున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు సొంత ఖర్చులతో సోమవారం చేతిపంపును రిపేరు చేయించినట్లు వార్డు సభ్యులు చింతా గంగయ్య, బైలడుగు రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతిపంపుల మరమ్మత్తుల విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలమైందని, చేతిపంపుల మరమ్మత్తులను పంచాయతీ నిధులతో రిపేరు చేయించుకొనేందుకు ఇటీవల పంచాయతీ సమావేశంలో కూడా తీర్మానం కూడా చేశామని, కానీ మరమ్మత్తులు మాత్రం చేయించలేదని వాపోయారు. గ్రామాలలో కనీసం చెడిపోయిన చేతి పంపులను కూడా బాగు చేయించే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని విమర్శించారు. ఇదేవిధంగా మండలంలోని కారుమంచి ఉర్దూ పాఠశాలలో కూడా చేతిపంపు చెడిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకపోవడంతో ఉపాధ్యాయులే స్వంత ఖర్చులతో చేతి పంపును బాగుచేయించారని తెలిపారు.

అటవీ సంరక్షణలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-బెల్లంకొండ: అటవీ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డిఎఫ్ఓ రామచంద్రరావు అన్నారు. సోమవారం మండలంలోని న్యూ చిట్యాల గ్రామంలో విత్తన బంతులు తయారు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వన సంరక్షణ సభ్యులతో అటవీ ప్రాంతంలో దొరికే విత్తనాలను కంపోస్ట్ వంటి వివిధ పదార్థాలతో బంతిలో విత్తనాన్ని ఉంచి తయారు చేసుకొని అటవీ ప్రాంతంలోని ఖాళీ ప్రదేశాల్లో వీటిని వదిలినప్పుడు వెంటనే పగిలిపోకుండా వర్షం వచ్చినప్పుడు మాత్రం నీటిని విత్తనానికి అందించి అది ఎదిగే దశలో జాగ్రత్తగా మొలకెత్తుతాయని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి స్కూల్ విద్యార్థులను సైతం అటవీ సంరక్షణలో భాగస్వామ్యం చేసినట్లయితే మంచి ఫలితాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వోలు, ఎఫ్‌బిఒలు పాల్గొన్నారు.

పాఠశాల, అంగన్వాడీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-బెల్లంకొండ: మండలంలోని రామాంజనేయ పురంలో రూ.35 లక్షల రూపాయలతో ప్రాథమిక పాఠశాలను, రూ.15 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని శుక్రవారం పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ప్రారంభించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న రామాంజనేయపురంలో ఎమ్మెల్యే చొరవతో భవనాలను నిర్మించడంతో మాకు ఆనందాన్ని ఇస్తుందని ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ రామచంద్రరావు, ఫారెస్ట్ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణం లోని ప్రభుత్వ బాలుర హై స్కూల్‌లో చదువుతున్న 800 మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకుండా ఖాళీగా ఉన్న 18 మంది టీచర్లు, ఒక హెచ్ఎం పోస్టును భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద పిల్లలు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు కట్టలేక ఈ స్కూల్లో చేర్పించారన్నారు. ఈ స్కూల్లో ఒక హెచ్ఎం 29 మంది టీచర్లు ఉండాల్సి ఉండగా రెండేళ్ల నుంచి కేవలం ఒక హెచ్ఎం 11 మంది టీచర్లు మాత్రమే ఉన్నారన్నారు. పట్టణంలో ఉన్న బాలికల హైస్కూల్లో 45 మంది టీచర్లు ఉన్నారు ఇక్కడ ఎంతమంది ఉండటం ఏంటి అక్కడ లేకపోవటం ఏంటని ప్రశ్నించగా ఈ స్కూలు జిల్లా పరిషత్ కిందకు వస్తుందని బాలుర స్కూలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్కూలుకి టీచర్ పోస్టులు తక్కువగా ఉంటాయని అని కొంతమంది అధికారులు చెప్తున్నారు. అందరికీ జీతాలు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వమేనని బాయ్స్ హైస్కూల్లోనూ టీచర్లను వెంటనే భర్తీ చేయాలని వివక్షత చూపితే 800 మంది పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని వాపోయారు. వెంటనే భర్తీ చేయకపోతే పిల్లల తల్లిదండ్రులతో కాళీ పోస్టులు భర్తీ అయ్యేంతవరకు ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వినుకొండ మండల తాసిల్దార్‌కు స్కూలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంపెంగుల అంబేద్కర్, బ్రహ్మయ్య, లక్ష్మీ పార్వతి, రాయుడు, వెంకట్రావు, శ్రీనివాస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తొలగించాలి : కాసా

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణ పరిధిలోని గుంటూరు బైపాస్ రోడ్డు పక్కన గల డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగిం చాలని సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శి కాసా రాంబాబు, పట్టణ కార్యదర్శి వైదన వెంకట్‌లు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లా డుతూ డంపింగ్ యార్డ్ నుండి వెదజల్లే దుర్వాసన వల్ల గుంటూరు, చిలకలూరిపేట వైపు వెళ్లే వాహనదారులు, పాలచారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రోగాల బారిన పడుతున్నారని అన్నారు. సమీపంలో నిర్మిస్తున్న టిట్కో గృహ లబ్ధిదారులు పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదని, పారిశుద్ధ కార్మికులు సైతం డంపింగ్ యార్డ్ లోకి వెళ్లలేకపోతున్నారని అన్నారు. డంపింగ్ యార్డ్ నుండి వెలువడే కాలుష్యం, పొగ వల్ల పట్టణ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు అన్నారు. డంపింగ్ యార్డ్ ను వెంటనే ఇక్కడ నుండి తొలగించాలని రాంబాబు జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

గురువులపై భక్తిశ్రద్ధలు ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రతి ఒక్కరూ తమకు విద్య నేర్పిన గురువుల పట్ల గౌరవం, భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సూచించారు. గురు పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వ్యాసమహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నమస్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, డిఆర్ఓ వినాయక, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్ డిపోల్లో మౌలిక వసతుల కల్పన

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని డిపోలలో టాయిలెట్స్ తదితర వసతులన్నీ మెరుగు పరచడంతో పాటు బస్ సర్వీసులు కూడా పెంచుతున్నట్లు ఆర్టీసీ ఈడీ (నెల్లూరు) ఎస్.కె. ఆదం సాహెబ్ తెలిపారు. సోమవారం ఆయన అధికారులతో కలిసి వినుకొండ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ గ్యారేజ్ లో విలేకర్లతో మాట్లాడుతూ దూరపు ప్రాంతాలు బస్సుల్లో వెళ్లి వచ్చేందుకు ఒకేసారి రిజర్వేషన్ చేయించుకుంటే 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఏ ప్రాంతాన్నించైనా ఆన్లైన్ ద్వారా టికెట్ రిజర్వేషన్ చేయించుకోవచ్చని తెలిపారు. వినుకొండ నుండి హైదరాబాదుకు ప్రయాణికుల అవసరాన్ని బట్టి సర్వీసులు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం ఈ. ఎన్ శ్రీనివాసరావు, పల్నాడు డి పి టి ఓ జిల్లా ఎన్ శ్రీనివాసరావు, స్థానిక డి ఎం కోటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

అయోధ్యస్వామి ఆశ్రమంలో గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని తాళ్లూరు, పెదకూరపాడు, బలుసుపాడు, లగడపాడు, అబ్బరాజుపాలెం, ముస్సాపురం గ్రామలలో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీదత్తాత్రేయస్వామి, శ్రీ షిర్డీ సాయిబాబా, శ్రీ అయోధ్య స్వామి వారికి పంచామృత అభిషేకములు, విశేషపూజలు చేశారు. గురుబందు శివప్రసాద్ భక్తులచే సామూహికంగా శ్రీసాయి సత్యవ్రతం జరిపించారు. గురుపౌర్ణమి విశిష్టతను స్వతంత్రభారతి వివరించారు. వేద పండితులు నుదురుపాటి హనుమంతురావు శర్మ, శ్రీనువాసుచార్యులు రామకృష్ణ శర్మ పాల్గొన్ని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు తాటి రామకృష్ణ, కోటేశ్వరమ్మ పర్యవేక్షణలో గురుపౌర్ణమి వేడుకలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీని సస్పెండ్ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: రూరల్ మండలం పరిధిలోని పెద్దిరెడ్డిపాలెం గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ పాముల మంజులత ప్రభుత్వ విధుల్లో అలసత్వం వహించడంతో సస్పెండ్ చేయమని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఓబుల నాయుడును సోమవారం ఆదేశించారు. నరసరావుపేట నియోజకవర్గం పరిధిలోని కేతముక్కల అగ్రహారం గ్రామానికి చెందిన బోయపాటి జయంతి బాబు అనే వృద్ధుడు పలమార్లు సచివాలయ వాలంటీర్, వెల్ఫేర్ సెక్రెటరీలను కలసి తనకు ప్రభుత్వం పెన్షన్ ఇప్పించాలని విన్నవించాడు. సచివాలయ సెక్రెటరీ, వాలంటీర్ ఇద్దరూ పట్టించుకోక పోవడంతో వృద్ధుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం 'స్పందన' కార్యక్రమం ద్వారా తన సమస్యను కలెక్టర్‌కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ స్పందించి సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీతో మాట్లాడారు. స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకుని వృద్ధునికి వృద్ధాప్య పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయినప్పటికీ స్థానిక సమస్యల కారణంగా వెల్ఫేర్ సెక్రెటరీ బోయపాటి జయంతి బాబు పెన్షన్ మంజూరు చేయక పోవడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ మంజులతను విధుల నుండి సస్పెండ్ చేయాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేసి ఆర్డరు కాపీ పంపుతున్నట్లు జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి ఓబులు నాయుడు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాకుండా ఆటంకపరిచే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : భాష్యం ప్రవీణ్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత భాష్యం ప్రవీణ్ సోమవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో కాయకష్టం చేస్తూ రోజు దినసరి వేతనాలకు పనిచేసుకుంటూ నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 టిఫిన్ బండ్లు, 30 తోపుడు బండ్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి దగ్గుమల్లి సాంబశివరావు, ఈవూరివారిపాలెం టీడీపీ నాయకులు కేతినేని మల్లికార్జున్, తెలుగు యువత కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, నాదెండ్ల మాజీ ఎంపీపీ కాటా శ్రీధర్, కొండ్రగుంట శ్రీనివాసరావు, కుంటా సదాశివరావు, మాజీ టీడీపీ కౌన్సిలర్లు గాలం కోటేశ్వరరావు, దివ్వెల వెంకటరత్నం, ఎన్టీఆర్ రఫీ, జాన్ పీరా, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, తిమ్మాపురం మాజీ సర్పంచ్ పావులూరి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఉచిత అన్న క్యాంటీన్‌లో 392 మందికి సోమవారం ఉచిత భోజన వసతి కల్పించారు.

చందవరంలో 113 మందికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నాదెండ్ల : మండలంలోని చందవరంలో భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో 113 మందికి నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5.65 లక్షల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యన్నం వెంకట రామి రెడ్డి మాజీ సర్పంచ్, చందవరం, తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి దగ్గుమల్లి సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంటా సదాశివరావు, విడపలపాటి వాసు, చెవిరెడ్డి కోటిరెడ్డి, చెవిరెడ్డి హరనాథ్ రెడ్డి, యన్నం పుల్లారెడ్డి, యన్నం పెద్ద పుల్లారెడ్డి, చెవిరెడ్డి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15వ విడత సోషల్ ఆడిట్‌పై సమీక్ష

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 15వ విడత సోషల్ ఆడిట్‌పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎండీఓ కె.మ్యాథ్యూబాబు మాట్లాడుతూ మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై 2022-23 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన సోషల్ ఆడిట్ వివరాలు కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. మండలంలో అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఈ పథకం పనులపై ఆడిట్ నిర్వహించాలని అన్నారు. సోషల్ ఆడిట్‌లో వచ్చిన అంశాలపై నివేదిక తయారు చేయాలన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో జరుగనున్న సోషల్ ఆడిట్‌లో వచ్చిన అంశాలపై ఈ నెల 17న ప్రజావేదిక నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ కోట ప్రసాద్, ఎస్ఆర్‌పీ టి.వెంకటేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే 15 నాటికి పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడులో తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆర్డిఓ రాజకుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ లోపు భూ సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల రైతులు ఈ భూ సర్వే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు భూ సర్వే జరిగే విధంగా కృషి చేయాలన్నారు. తహశీల్దార్ క్షమారాణి సూపర్‌వైజర్ నిర్మల కృష్ణ, తహశీల్దార్ మాధవి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రెవెన్యూ పరిధిలో నిర్వహిస్తున్న రీసర్వే విధానాన్ని పరిశీలించారు. రైతులకు ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వం కొలతలు వేసి, హద్దు రాళ్లు కూడా ఉచితంగా వేస్తారన్నారు. రైతులు సర్వేయర్లకు సహకరించి లింకు డాక్యుమెంట్లు, పట్టాదారు పాసుపుస్తకాలు చూపి హెచ్చుతగ్గులు సరిచేయాలని రైతులకు అర్థమయ్యే విధంగా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని ఆమె అన్నారు.

వైభవంగా రోటరీ సభ్యుల ప్రమాణస్వీకారం

విశాలాంధ్ర-వినుకొండ: రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ప్రమాణ స్వీకారం మహోత్సవం సోమవారం పల్నాడు రోడ్ లోని బృందావన హోటల్ నందు వైభవపేతంగా జరిగింది. పట్టణానికి చెందిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గా చిరుమామిళ్ల కోటేశ్వరరావు,ను సెక్రెటరీగా గుత్తా. గురునాథం, ట్రెజరర్ గా నాయబ్. రసూల్, ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ గవర్నర్ బూసి రెడ్డి. శంకర్ రెడ్డి, పాల్గొని ఆయన చేతుల మీదగా నూతన సభ్యులు పరిచయం మరియు ప్రమాణం చేయించారు. గవర్నర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల గా రోటరీ క్లబ్ వినుకొండలో చేస్తున్న కార్యక్రమాలను కొని ఆడారు. అనంతరం గత సంవత్సరం అధ్యక్ష కార్యదర్శులకు సభ్యులకు ఘనంగా సత్కారాలు చేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ గవర్నర్ ఆలా. శ్రీనివాసరావు, గన్నమనేని. నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర-వినుకొండ: శావల్యపురం మండలం పొట్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో తంగిరాల ఈశ్వరరావు అని నిరుపేద కుటుంబానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా అగ్ని ప్రమాదాన్ని గురై కట్టుబట్టలతో ఇబ్బంది పడుతున్నా వారికి గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు ద్వారా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు వారు స్థాపించిన శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు సోమవారం అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం, బియ్యం, వంట సామాగ్రి, బట్టలు అందజేశారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని అగ్ని ప్రమాద బాధితులకు తాము అండగా ఉంటామని జి.వి.ఆంజనేయులు ఫోన్ ద్వారా బాధితునితో మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం త్వరితగతిన బాధితులకు ఇల్లు మంజూరు చేసి వారికి ఆర్థిక సహాయం చేయాలని లేనిపక్షంలో బాధితుల తరపున పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల హనుమంతరావు, గద్దే వీర మస్తాన్రావు ,సంఘం డైరీ డైరెక్టర్ గడిపుడి రామాంజనేయులు, ఎంపీటీసీ మాజీ దావీదు, పొందురి రామయ్య పలువురి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇంటికి సంబంధించిన రెండు డాక్యుమెంట్స్ పోయినవి

పల్నాడు జిల్లా మాచవరం మండలం మాచవరం గ్రామానికి చెందిన **బలుసు పాటిలక్ష్మి** అను నేను బస్సులో పిడుగురాళ్ల నుండి మాచవరం వస్తుండగా మార్గమధ్యంలో ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్స్ పేపర్లు పోయినవి. పిడుగురాళ్ల SROలో రిజిస్టర్ చేయబడిన లింక్ డాక్యుమెంట్స్ నెంబర్ **860/2009 & 3490/2017** నెంబర్లు గల డాక్యుమెంట్లు పోయినవి.ఎవరికైనా దొరికినచో మాకు తెలియ పరచగలరని కోరుచున్నాము. మా సెల్ నెంబర్లు **9391626182, 8688530421**

రాజేష్ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి: పట్టణానికి చెందిన పొట్టి రాజేష్‌కుమార్ అమెరికాలో ఆదివారం ప్రమాదవశాత్తూ బీచ్‌లో మృతిచెందగా అతని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని స్వదేశానికి తెచ్చేందుకు తెదేపా జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబునాయుడు కూడా కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి జయశంకర్‌కు లేఖ వ్రాయడం చరవాణిలో మాట్లాడా రని, తాను కూడా ఇటు అమెరికా రాయభార కార్యాలయంతో సమ న్వయం చేసుకొని మృతదేహాన్ని త్వరితగతిన స్వదేశానికి రప్పించేం దుకు తానా ప్రతినిధులతో మాట్లాడినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ మేలు

విశాలాంధ్ర-అద్దంకి : ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ వేగవంతంగా సర్టి ఫికెట్లు అంది మేలు జరుగుతుం దని శాప్‌నెట్ చైర్మన్ నియోజక వర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సోమవారం అద్దంకి పురపాలక సంఘం రెండవ సచివాలయం నంబూరివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి పలు రకాల ధృవీకరణ పత్రాలను కృష్ణచైతన్య అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్,వార్డు కౌన్సిలర్ వైకుంఠ సుబ్బరావమ్మ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి ; రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వ ర్యంలో సింగరకొండ వద్దగల శ్రీరామ ఆశ్రమంలో వృద్ధులకు సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. విశ్రాంత శానిటరీ మేస్త్రి కత్తి దానియేలు వర్ధంతిని పురస్కరించుకొని అతని కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నూతన అధ్యక్షులు చిన్ని మురళీ కృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరుకూరు, గొల్లపూడిలో గ్రామసభలు

విశాలాంధ్ర-పర్చూరు: జగనన్న సురక్ష పథకంలో భాగంగా సోమ వారం మండలంలోని చెరుకూ రు-1, గొల్లపూడి గ్రామ సచివా లయ పరిధిలో గ్రామసభలు జరిగాయి. మండల ప్రత్యేక అధికారిగా బాపట్ల జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు. గ్రామస్తుల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సంధ్యశ్రీ, ఎంపీడీఓ ప్రద్యుమ్నాకుమార్, డీటీ నాగలక్ష్మి, ఈఓఆర్డీ షేక్ గౌస్ మొహిద్దీన్ ఆలీ, జేసీఎస్ ఇన్‌చార్జి ముప్పాళ్ళ రాఘవయ్య, సర్పంచ్‌లు పేరం సుబ్బారావు, రామకృష్ణ, కార్యదర్శి కొసనా సత్యనారాయణ ఉన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

విశాలాంధ్ర - చీరాల : ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని, అవసరమైతే పట్టణ బహిష్కరణకు కూడా వెను కాడబోమని చీరాల ఒకటవ పట్టణ సీఐ మల్లిఖార్జునరావు అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ లకు, పాత నేరస్తులకు సీఐ వి మల్లిఖార్జునరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు మాట్లాడుతూ గతంలో నేర చరిత్ర ఉన్నవారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే ఉపేక్షించేది లేదని,నేరస్తులందరిపై నిఘా ఉంటుందని మంచి ప్రవర్తనతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని వ్యాస పూర్ణిమ, గురు పూర్ణిమ పర్వదినంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలను ప్రత్యేకంగా అలంకరించారు. పంచామృత అభిషేకాల అనంతరం ప్రత్యేక పూజలు చేసి హారతి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం అన్ని సాయిబాబా మందిరాల వద్ద అన్న ప్రసాదాన్ని అందించారు. మందిర ప్రాంగణాలు కిటకిట లాడాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని ఈపురుపాలెంలో, దేవాంగపురిలో, బెస్తపాలెంలో తదితర ప్రాంతాలలో ఉన్న మందిరాలలో సాయిబాబాను సుందరంగా అలంకరించారు.

నేడు రోశయ్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ప్రధాన గేటు వద్ద నిర్మించిన చీరాల నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గానూ, తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గానూ పనిచేసిన ఆర్యవైశ్య ప్రముఖులు దివంగత కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణకు చేయనున్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రోశయ్య కుటుంబ సభ్యులు, బాపట్ల ఎంపి నందిగం సురేష్, స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, మాజీ మంత్రి వర్యులు ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చీరాల నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు బైక్ ర్యాలీ, 6 గంటలకు విగ్రహావిష్కరణ అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బాధ్యతగా ప్రతి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : సహృదయ భావనతో బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు స్పందన కార్యక్రమంలో సమస్యల వినతులను ఎస్పీకి వివరించారు. జిల్లాలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే 60 ఏళ్ల వృద్ధుడు మహమ్మద్ ఇలియాజ్ పక్షవాతంతో బాధపడుతూ తన సమస్యను ఎస్పీ విన్నవించుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాగా పక్షవాతం వలన నడవలేక అతడు పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్లి, సమస్యను అడిగి తెలుసుకొని వెంటనే చట్ట పరిధిలో అతడి సమస్యను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థికపరమైన అంశాలు ఇతర సమస్యలతో మొత్తం 61 మంది పిర్యాదు చేశారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు దుర్మార్గం

విశాలాంధ్ర - చీరాల : సమాజంలో ఫోర్త్ పిల్లర్‌గా ఉన్న మీడియా వ్యవస్థపై దాడులు చేయటం దుర్మార్గమైన చర్యని ప్రశ్నించే గొంతులను నొక్కేయాలని చూస్తున్న మతోన్మాద దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ భవనంలో సీనియర్ జర్నలిస్టు దమ్ము విజయభాస్కర్ అధ్యక్షతన ఇండిపెండెంట్ జర్నలిస్ట్ తులసి చెందును హత్య చేస్తామన్న బెదిరింపులను ఖండించేందుకు "మీడియా స్వేచ్ఛ - అవంతరాలు" అనే అంశంపై ఏపీడబ్ల్యూజే ఎఫ్,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ప్రశ్నించే స్వరాలపై మతోన్మాద దాడులు జరుగుతున్నాయని దేశభక్తి అంటే ప్రశ్నించే గొంతులపై దాడి చేయడమేనా అంటూ ప్రశ్నించారు. వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ చీకటి శక్తుల అరాచకాలు గురించి వార్త కథనాలతో ప్రజలలో చైతన్యం కలిగించిన సీనియర్ జర్నలిస్టు గౌరీ శంకర్‌ను నాడు తన ఇంటి వద్దనే దుండగులు తుపాకులతో అత్యంత దారుణంగా కాల్చి చంపిన ఘటనలు ఉన్నాయన్నారు. నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్, కుట్ర పూరిత చర్యలను ప్రజలకు తెలియ జేస్తూ వార్త కథనాలను, విశ్లేషణలు ప్రసారం చేస్తూ ప్రశ్నిస్తున్న ఇండిపెండెంట్ జర్నలిస్టు తులసి చందుపై హత్య చేస్తామన్న బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మీడియా స్వేచ్ఛను హరించాలని చూస్తున్న చీకటి శక్తులను, మతోన్మాదులను కఠినంగా శిక్షించాలన్నారు. జర్నలిస్టు తులసి చందు పై దాడులు జరిగితే దానికి పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టు తులసి చందుకు రక్షణ కల్పించాలని కోరుతూ ఆర్డీఓ సరోజినీకు ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు వినతి పత్రం అందజేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు తీర్మానించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాచర్ల మోహన్రావు,గుమ్మడి ఏసు రత్నం,పి కొండయ్య, ఎన్ బాబురావు, లింగం జయరాజు, శీలం వెంకటేశ్వర్లు, గొర్రెపాటి రవి,ఎస్ కే జిలాని,గజవల్లి శ్రీను, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -మార్టూరు : అరాచక రాక్షస పాలన పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ప్రజా అప్రమత్తతే శ్రీరా మరక్ష అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సోమవారం మార్టూరులో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ పాలన గాడిలో పడాలంటే తెలుగుదే శంతోనే సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం ప్రభంజనాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు అడ్డదారులు తొక్కి అధికారం లోకి రావాలని వైసిపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుండ న్నారు. నిజాయితీగా గెలవలేమనే భయంతో ఓటర్లను తొలగించి అక్రమ ఓటర్లను చేర్పించేందుకు కుయుక్తులు పన్నుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల చివరి రోజు వరకు అప్రమత్తంగా పని చేయాలని నాయకులకు కార్య కర్తలకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఓటర్ల తొలగింపు పై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవా లన్నారు. బూతు స్థాయిలో, పేజీ స్థాయిలో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త సమీక్ష జరిపి ఓటర్లను చైతన్యం చేయాలన్నారు. ప్రజల్లో ప్రశ్నించేతత్వం పెరగాలన్నారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలపై అక్రమాలపై ప్రజలు తిరగబడాలన్నారు. ఓటర్ల వ్యవహారంలో అధికా రులు నిష్పక్షపాతకంగా వ్యవహరించాలన్నారు. అర్హులైన ఓటర్లకు ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని గుర్తు చేశారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం పునర్నిర్మాణమే లక్ష్యంగా అధినేత చంద్రబాబు మినీ మేనిఫెస్టో రూప కల్పన చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని కాంక్షించి అద్భుత మేనిఫెస్టోకు శ్రీకారం చుట్టారన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యం అన్నారు. తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి సంక్షేమం సాధ్యమన్నారు. గురు పౌర్ణమి వేడు కల సందర్భంగా మార్టూరులో సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆంజనేయ స్వామి విగ్రహం కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం నాయకులతో కార్యకర్తలతో ముచ్చ టించారు. పలు కుటుంబాలను పరామర్శించారు.

ఇసుక అక్రమ తవ్వకాలు సహించేది లేదు: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ఇసుక తవ్వకాలు జరిగితే సహించేది లేదని కలెక్టర్ రంజిత్‌బాషా హెచ్చరించారు. జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అధికారులు పూర్తిగా అరికట్టాలన్నారు. ల్లాలో ఇసుక రేవుల గుర్తింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కొల్లూరు మండలం ఓలేరు వాగులో ఇసుక పూడికతీతపై అధికారులతో ఆయన చర్చించారు. 25 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వడానికి అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లా పరిధిలో కొత్తగా ఇసుక రేవులు గుర్తించటానికి అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రోడ్డు పక్కన, కాలవలవెంట, చెరువు గట్లను కొందరు విచక్షణారహితంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నారనే ఆరోపణలపై అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్లతో ప్రత్యేక బృందాలను నియమించి తనిఖీలు చేయించాలని జిల్లా సంయుక్త కలెక్టర్‌కు ఆయన సూచించారు. పర్యావరణ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారుల నిశిత పరిశీలన ఉండాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు జిల్లాలో జరిగితే సహించేది లేదని, సెబ్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆదనపు ఎస్పీ మహేష్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి ఆర్.రాజేష్ కుమార్, సెబ్ సూపరింటెండెంట్ నరసింహారావు, ఆర్డీవో చంద్రశేఖర్ రెడ్డి, అనుబంధ శాఖల అధికారులు,జెపి వెంచర్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : జగనన్నకు చెబుదాం అర్జీలను గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కల క్టర్ పి.రంజిత్ బాషా అధికారు లను ఆదేశించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్పందన రీ ఓపెన్ అర్జీలు ఎక్కువగా పంచాయతీ,రెవెన్యూ శాఖల్లో అర్జీలురీ ఓపెన్ అవుతున్నాయన్నారు. అధికారులు స్పందన రీ ఓపెన్ అర్జీలు పైప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా ఓపెన్ డిపేకేషన్ ఫ్రీప్లస్ కార్యక్రమంపై ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామాల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన సేవలను అందించాలన్నారు. గ్రామాల్లో వాలంటీర్లు వారీగా అధికారులు సేవా వివరాలు సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.హెచ్.శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్,వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్,డి.ఎస్.ఓ విలియమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రభుత్వ భూములను కబ్జా చేసి వాటిలో అక్రమ కట్టడాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రంజిత్‌బాషాకు బహుజన్ సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు సోమవారం స్పందనలో పిర్యాదు చేశారు. అదేవిధంగా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మారుస్తూ ప్రభుత్వ భూములను సైతం కలిపివేసుకుంటున్నారని చెప్పాను. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాగిత కలెక్టర్‌ను కోరారు.

ప్రతి ఇంటికి టీడీపీ చేరువే లక్ష్యం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం సోమవారం తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో జరిగింది. ఇటీవల ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా శక్తి, యువగళం, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత పథకాలను అమలు చేయడంతో పాటు, పేదలను ధనవంతులుగా చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం ఆపేసిన అన్నా క్యాంటీన్‌లు, సంక్షేమ పథకాలు పునరుద్దరించి అండగా నిలవడంతో పాటు, తూర్పు పిన్నిబోయినవారి పాలెం గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని నరేంద్ర వర్మ హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడం కోసం ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పట్టణంలోని రైలుపేట, తహశీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న సచివాలయాల్లో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకే పాలన అనే విధంగా అధికారులంతా తమ గ్రామాలకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ భానుప్రతాప్, కాగిత సుధీర్‌బాబు, కోకి రాఘవరెడ్డి, సయ్యద్‌పీర్, చింతల రాజశేఖర్ తదితరులున్నారు.

గ్రామాల్లో కుక్కల ఏరివేత

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామసింహాల బెడద తీవ్రంగా పెరిగిపోయి మనుషులు పశువులపై దాడులు చేస్తుండడంతో సర్పంచులు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.నక్కబొక్కలపాడు కొప్పెరపాడు గ్రామాలలో కుక్కల ఏరివేతను పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం చర్యలు చేపట్టారు.గతంలో మాదిరిగా కుక్కలను కాల్చివేయడం కాకుండా,వాటి మెడకు ఉచ్చులు బిగించి పట్టుకుంటున్నారు.అనంతరం వాటిని ఒక వాహనంలో తరలించి అటవీ ప్రాంతంలో వదిలి వేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచి ధూళిపాళ్ల బుల్లిరామయ్య,పంచాయతీ కార్యదర్శి సీతామాలక్ష్మి,కొప్పెరపాడు గ్రామ సర్పంచి బండారు వెంకయ్యమ్మ గురవయ్య,పంచాయతీ కార్యదర్శి అనీలు,వీఆర్వో శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు.

గంగమ్మ ఆలయంలో గొట్టిపాటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామ శివా రులో భక్తుల పాలిట కొంగు బంగారమై భాసిల్లుతున్న ఈర్ల గంగమ్మ ఆలయంలో సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు.గుంటుపల్లి ఎంపీటీసీ దూళిపాళ్ల శ్రావణి పున్నారావు కుమార్తె మోక్ష శ్రీ పుట్టింటూకులకు గొట్టిపాటి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎంపీటీసీ కుమార్తె మోక్ష శ్రీ నీ ఆశీర్వదించి కొంచెం సేపు సరదాగా గడిపారు.ఈ ఆయన వెంట మండల తెలుగు యువత దూళిపాళ్ల హనుమంతరావు,మండల ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సుబ్బారావు,సీనియర్ నాయకులు మలినేడి గోవిందరావు,అంబడిపూడి మాజీ సర్పంచ్ మండలపు సుధాకర్,ధూళిపాళ్ల వీరాంజనేయులు,గొట్టిపాటి లక్ష్మయ్య,ఏడుకొండలు, తన్నీరు వీరాంజనేయులు తదితరులు వున్నారు.

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర - బల్లికురవ : గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని నక్కబొక్కలపాడు,గ్రామంలోని షిరిడి సాయిబాబా ఆలయాలలో వేకువజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు,హెూమాలు నిర్వహిం చారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో సాయి నామస్మరణతో భక్తులు పులకించి పోయారు .మధ్యాహ్న హారతి అనంతరం సుమారు 5000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాలలోని బాబా విగ్రహాలను రకరకాల పూలతో నయనానందకరంగా అలంకరించారు. ఏకాహం కార్యక్రమాలతోపాటు,ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.దేవాలయాలతో పాటు,వివిధ దేవతా ప్రతిమలను,ఆలయ గోపురాలను విద్యుత్ దీపాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.సాయంత్రం వేళ పల్లకి ఊరేగింపు గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకుడు దాసరి ప్రసాద్ మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మంత్రి అనుచరుల నుంచి రక్షణ కల్పించాలి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : వైకాపా మంత్రి మేరుగ నాగార్జున అనుచరులు దుర్భషలాడుతూ అంతుచూస్తాం అని బెదిరించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా పలువురు నాయకులతో కలిసి సోమవారం ఎస్పీ వకుల్‌జిందాల్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో జగనన్న కాలనీ గృహాల లబ్ధిదారులు సమస్యలు ఎదర్కోంటున్నామని తెలుపగా సమస్యలను తెలుసుకునేందుకు జగనన్న కాలనీ పరిశీలించడానికి వెళ్లానన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగా నాగార్జున అనుచరులు తీవ్ర పదజాలముతో హెచ్చరికలు చేస్తూ, ఖబడ్దార్ నీ అంతు చూస్తాం, బట్టలు ఊడదీసి తంతాం బెదిరించారన్నారు. బెదిరించిన వారిపై చర్యలు తీసుకుని రక్షణ కల్పించాలని ఎస్పీని ఆయన కోరారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు సలగల రాజశేఖర్, గొల్లపల్లి శ్రీనివాసరావు, చప్పిడి వెంకట్రావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

సంక్షేమమే లక్ష్యంగా సంస్కరణలు

విశాలాంధ్ర - నిజాం పట్నం : పేదల సంక్షే మమే లక్ష్యంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో సంస్కరణలు తెచ్చారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు.సోమవారం నిజాం పట్నం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపీ మోపిదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యమన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్ నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు.చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తు రాష్ట్రంలో సూపరిపాలన అందిస్తు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఎక్కడ అవినీతికి ఎక్కడ తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా నవరత్నాలను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారని చెప్పారు.పారదర్శక పాలన అంటే ఇదేనని ఎంపీ అన్నారు.ప్రతి ఒక్కరూ సీఎం జగన్ ను ఆదరించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్ ఖాన్, ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి, ఉప సర్పంచ్ మార్కండేయులు, సెక్రెటరీ అజయ్ కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -మార్టూరు : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీరాల మాజీ ఎమ్మెల్యే పర్చూరు వైకాపా సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామ సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమంచి కృష్ణమోహన్ పాల్గొన్నారు. అనంతరం ఇసుకదర్శి కాలనీలోని డ్రైనేజ్ సమస్యను పరిశీలించిన ఆమంచి కృష్ణమోహన్ వెంటనే పరిష్కరించాలని అధికారులని ఆదేశించారు. అనంతరం మార్టూరు మండలంలోని చిమిరెబండా గ్రామం నందు యూపీ స్కూల్ ఆమంచి కృష్ణమోహన్ సౌజన్యంతో జిల్లా పరిషత్ హైస్కూల్‌గా ఉన్నతీకరణ అయిన సందర్భంగా ఉపాధ్యాయులు ఆమంచిని సన్మానించారు.ఈ కార్యక్రమాలలో పర్చూరు నియోజకవర్గంలోని జడ్పీటీసీలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు,పార్టీ మండల కన్వీనర్లు,మండల జెసిఎస్ కన్వీనర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,మండల అధికారులు,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు,వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

నేడు గాంధీ, రోశయ్య విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేమూరు : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రాంగణంలో ఈనెల 4వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు జాతిపిత మహాత్మా గాంధీ, వేమూరు వాసి, తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున చేతుల మీదుగా మహాత్మా గాంధీ విగ్రహాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కెవిపి రామచంద్ర రావు చేతుల మీదుగా రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని కళ్యాణ మండప సంఘం ప్రతినిధులు తెలిపారు. శాస్త్రోక్తంగా కళ్యాణ మండప ప్రారంభ కార్యక్రమం పూర్తి చేసుకున్నప్పటికీ లాంచనంగా రోశయ్య కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావు దంపతుల చేతుల మీదుగా ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు కార్యక్రమానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలువురు శాసనసభ్యులు రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రులు వివిధ విభాగాలకు చెందిన చైర్మన్‌లు ఉన్నతాధికారులు,రెండు రాష్ట్రాలకు చెందిన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు వివిధ విభాగాలకు చెందిన నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు కోరారు.

రోడ్డెక్కిన బేడ బుడగ సంఘం

విశాలాంధ్ర - వేమూరు : స్థానిక అంబేద్కర్ నగర్ కాలనీలో 40 ఏళ్ల నుండి నివాసం ఉంటున్న బేడ బుడగ జంగం కులానికి చెందిన 60 కుటుంబాల వారు ప్రభుత్వం తమను గుర్తించడం లేదంటూ సోమవారం ఆందోళనకు దిగారు. దాదాపుగా 200 మంది సభ్యులు తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరారు. ఏ ఒక్క ప్రభుత్వం తమ కులాన్ని గుర్తించడం లేదని కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందడం లేదని తమ పిల్లలను చదివించుకునేందుకు కూడా ప్రభుత్వ సహకారం అందడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నికల ముందు తమ ముందుకు వచ్చే నాయకులకు సమస్యను విన్నవించుకోవడం ఎన్నికలయ్యాక తమను ఎవరూ పట్టించుకోవడం లేదని తమ బాధను వ్యక్త పరిచి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు వారి సమస్యలను అర్థం చేసుకున్న తహసిల్దార్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగా ర్జునకు ఫోన్ ద్వారా తెలిపారు. స్పందించిన మంత్రి తక్షణమే ప్రభుత్వంతో సంప్రదించి బేడా బుడగ జంగం వారికి కుల ధృవీకరణ పత్రాలు మంజూ రుతో పాటు సంక్షేమ పథకాలు అందే విధంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన సభ్యులు ఆందోళన విరమించారు.

పేదల పక్షపాతి సీఎం జగన్: చైతన్య

విశాలాంధ్ర - బల్లికురవ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని వారికోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారని శాపు నెట్ చైర్మన్,అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు.సోమవారం మండల పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ,సంక్షేమ పథకాల అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందరి వారి కోసం జగనన్న సురక్ష పథకం ప్రవేశపెట్టారన్నారు.అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందరివారు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వారి సమస్యను పరిక్షించే విధంగా వారికి కావలసిన సర్టిఫికెట్లు ఉచితంగా మంజూరు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రోజు రోజుకి పెరుగుతున్న ప్రజాదరణ చూసి వారవలేని ప్రతిపక్షాలు వారి ఉనికి కాపాడుకునేందుకు లేనిపోని రాధాంతాలు చేస్తు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆయన విమర్శించారు.గతంలో ప్రభుత్వ కార్యాలయంలోని పనులు కోసం ప్రజలు రోజుల తరబడి తిరిగే వారిని కానీ నేడు సచివాల వ్యవస్థతో పనులు కోసం రోజులు తరబడి ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగవలసిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య,గ్రామ సర్పంచి జూపల్లి రాఘవరావు,ఎంపీపీ బడుగు.శ్రీలక్ష్మి,సర్పంచులు ధూళిపాళ్ల బులిరామయ్య,తన్నీరు లేపాక్షి విష్ణు,జెసిఎస్ మండల ఇన్చార్జి టీ.నరేష్,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.శ్రీను వలి,ముద్దపాటి శంకర్,మల్లాయపాలెం మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ, అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు,బండి గంగా ప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు